నేడు హ్యాండ్లూమ్ వాక్

కార్వాన్, ఆగస్టు 6 : ఆగస్టు7న జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని చేనేత కార్మికుల అధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలంగాణ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏడాదిలాగే ఈ సారి కూడా ప్రతి జిల్లాలో హ్యాండ్లూమ్ వాక్ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని నెక్లెస్ రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి చేనేత కార్మికులందరూ ర్యాలీగా వెళ్లి పీపుల్స్ ప్లాజాలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన హ్యాండ్లూమ్ ఎక్స్‌పో, హ్యాండ్లూమ్ వాక్‌లో పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి చేనేత కార్మికుడితో పాటు పద్మశాలి కుల సోదరులందరూ పాల్గొనాలని అంబటి శ్రీనివాస్ కోరారు.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి : రాజేశ్‌ఖన్నా

సుల్తాన్‌బజార్, ఆగస్టు 6 : జాతీయ ఆరోగ్య మిషన్(ఎన్‌హెచ్ ఎం)పథకంలో ఎన్నో సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తక్షణమే క్రమబద్ధీకరించాలని ఏఐటీ యూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామరాజేశ్‌ఖన్నా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కోఠిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్‌హెచ్‌ఎం పథకంలో విధులు నిర్వహిస్తున్న 17,514 మంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీరించాలని ప్రభుత్వాన్ని కోరారు. సుప్రీం కోర్టు గైడ్ లైన్స్ ప్రకారం ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనాన్ని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని కోరారు. మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులను మంజూరు చేయడంతో పాటు ప్రతి నెలా 1వ తేదిన వేతనాలను చెల్లించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 65 సంవత్సరాలు నిండిన వారికి రిటైర్మెంట్ ప్రకటించి నెలకు రూ. 25 వేల పెన్షన్ ఇవ్వాలని అన్నారు.

గోల్కొండ ఎల్లమ్మ ఆలయ హుండీ లెక్కింపు

మెహిదీపట్నం, ఆగస్టు 6 : గోల్కొండ జగదాంబిక మహంకాళి ఎల్లమ్మ ఆలయంలో ఆషాఢ మాసం బోనాలు ముగియడంతో మంగళవారం దేవాదాయ శాఖ అధికారులు హుండీని లెక్కించారు. హుండీ ఆదాయం రూ. 1,07, 165 రూపాయలు రాగా మొత్తం 9 పూజలకు కలిపి మొత్తం రూ.11,22, 546 వచ్చిందని ఈవో శ్రీనివాస్ రాజు తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో ఈవో శ్రీనివాస్ రాజుతో పాటు బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ కాంత అరవింద్ మహేశ్‌కుమార్, కులవృత్తుల సంఘం అధ్యక్షుడు సాయిబాబాచారి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తదితరులు

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

కాచిగూడ,ఆగస్టు 6 : ప్రజలు చెత్తను రోడ్లపై వేయకుండా చెత్తఆటోల్లో వేసి పరిశుభ్రతను పాటించాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ విజ్ఞప్తి చేశారు. 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమాన్ని కాచిగూడలో నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, స్థానిక కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వచ్ఛతతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని అన్నారు. 'స్వచ్ఛదనం-పచ్చదనం'పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ సంధ్యారాణి, డీసీ మారుతిదివాకర్, ఏఎంవోహెచ్ హేమలత, యూసీడీ రజిత, డివిజన్ అధ్యక్షుడు ఎర్ర భీష్మాదేవ్, కృష్ణాగౌడ్, తిరుపతినాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మొక్కలు పంపిణీ..

మొక్కలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ అమృత

అంబర్‌పేట : 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంలో రెండో రోజు నల్లకుంట డివిజన్‌లోని అంజయ్యనగర్, ప్రశాంత్‌నగర్, టీఆర్టీ కాలనీ మోత నాగేశ్వర్‌రావు పార్కు పరిసర ప్రాంతాలలో జరిగింది. డివిజన్ కార్పొరేటర్ వై.అమృత పాల్గొని ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. కాలనీలో పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలను తొలగింపజేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి రవీందర్, ఏఈ దివ్య, వర్క్ ఇన్‌స్పెక్టర్ నరేందర్, సీఓ చండీకేశవరం, ఎస్ఎఫ్ఏ బాబురావు, బీజేపీ నాయకులు కె.బి.నర్సింగ్‌రావు, మహేష్, ఎస్.నర్సింగ్‌రావు, మధు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

చెప్పల్ బజార్‌లో..

స్థానికులకు మొక్కలను అందజేస్తున్న కార్పొరేటర్ ఉమ

కాచిగూడ : ప్రభుత్వం చేపట్టిన 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమాన్ని మంగళవారం కార్పొరేటర్ ఉమా యాదవ్ డివిజన్‌లోని చెప్పల్‌బజార్ తదితర ప్రాంతాల్లో నిర్వహించారు. అనంతరం పరిసర ప్రాంతాలను శుభ్రం చేసి, మొక్కలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్, అధికారి డెన్సిల్, సుభాష్‌పటేల్, బల్వీర్, భీష్మా తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలి..

చిక్కడపల్లి : ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని డు ముఠా జయసింహ అన్నారు. గాంధీనగర్‌లో విష్ణు అపార్ట్‌మెంట్ వద్ద 'స్వచ్ఛదనం- పచ్చదనం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన జీహెచ్ఎంసీ మున్సిపల్ అధికారులతో కలిసి చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఎంసీ ఖాదర్ మోహియుద్దీన్, ఏఎంఓహెచ్ మైత్రేయి, బీఆర్ఎస్ నాయకులు రాకేశ్‌కుమార్, ముఠా నరేశ్, శ్రీధర్‌రెడ్డి, పాశం రవి పాల్గొన్నారు.

చెత్తను తొలగించేందుకు చర్యలు..

ఎస్సార్టీ క్వార్టర్స్‌లోని ఖాళీ స్థలంలో పేరుకుపోయిన చెత్తను పరిశీలిస్తున్న ముఠా జయసింహ తదితరులు

గాంధీనగర్ ఎస్సార్టీ క్వార్టర్స్‌లో పారిసరఫరాల శాఖకు సంబంధించిన ఖాళీ స్థలంలో పేరుకుపోయిన చెత్తను తొలగించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ జోనల్ కమిషర్‌తో మాట్లాడడం జరిగిందని, పేరుకు పోయిన చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు.

దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

జీహెచ్ఎంసీ కమిషనర్ అమ్రపాలితో మాట్లాడుతున్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్

మెహిదీపట్నం,ఆగస్టు 6 : ప్రజలకు దోమల నివారణకు జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలని కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. జీహెచ్ఎంసీ కమిషనర్ అమ్రపాలితో ఎమ్మెల్యే సమావేశమై దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. అదే విధంగా నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని అన్నారు. దీనికి స్పందించిన కమిషనర్ సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మందులు అందజేస్తున్న కార్పొరేటర్ బి.పద్మ

అంబర్‌పేట, ఆగస్టు 6 : జీహెచ్ఎంసీ నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి అన్నారు. డివిజన్‌లోని భరత్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని మంగళవారం ఆమె ప్రారంభించి మాట్లాడుతూ.. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా దోమల పట్ల జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మెడికల్ ఆఫీసర్ డా.కాలేరుదీప్తి, ఏఎంఓహెచ్ డా.హేమలత, సీనియర్ నాయకుడు బి.వెంకటరెడ్డి, నాయకులు మిర్యాల శ్రీనివాస్, ఎన్.వెంకటరమణ, గోవిందు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

పీజీ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని పీజీ కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ, ఎమ్మెస్సీ, ఎంకామ్, ఎంకామ్ (ఐఎస్), ఎంఎ ఎస్‌డబ్ల్యూ, ఎంలిబ్‌ఐఎస్సీ, ఎంజేఅండ్‌ఎంసీ తదితర కోర్సుల రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షా ఫీజును ఈ నెల 20లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలన్నారు.రూ. 300 అపరాధ రుసుంతో 27 వరకు చెల్లించవచ్చు నారు. వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలి.

కోఠి యూపీహెచ్‌సీలో 'స్వచ్ఛదనం- పచ్చదనం'

సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హైదరాబాద్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ జే వెంకటి అన్నారు. ఈ మేరకు మంగళవారం కోఠిలోని ఆర్‌హెచ్ఎఫ్‌డబ్ల్యూటీసీ యూపీ హెచ్‌సీ ఆవరణలో 'స్వచ్ఛదనం- పచ్చదనం' క్యాంపెయిన్‌లో పరిశుభ్రతా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన కింగ్ కోఠి క్లస్టర్ ఎస్‌పీహెచ్‌వో డాక్టర్ సాయిబాబు,యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్‌రెడ్డి లతో కలిసి చీపురు బట్టి చెత్తను ఊడ్చి అందరికీ ఆదర్శంగా నిలిచారు.

– సుల్తాన్‌బజార్, ఆగస్టు 6

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కార్వాన్ మార్కెట్ రోడ్‌లో చెత్తను తొలగించిన అనంతరం జీహెచ్ఎంసీ సిబ్బందితో బీజేపీ నాయకుడు దేవర వంశీ

కార్వాన్, ఆగస్టు6 : మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల మన ఆరోగ్యం కూడా బాగుంటుందని గుడిమల్కాపూర్ డివిజన్ బీజేపీ నాయకుడు దేవర వంశీ అన్నారు. కార్వాన్ ప్రధాన రోడ్డులో పాత కల్లు కంపౌండ్ సమీపంలోని రోడ్డు మధ్యలో స్థానికులు ప్రతి రోజూ చెత్తను వేస్తున్నారు. దీంతో రోడ్డంతా చెత్తతో కబ్జాకు గురై వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో స్థానికుల ఫిర్యాదుతో స్పందించిన తాను సమస్యను జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులకు తెలపడంతో చెత్తను తొలగించి పరిశుభ్రంగా మార్చడం జరిగిందని దేవర వంశీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఓ లలిత కుమారి, ఎస్ఎఫ్ఏ మహేందర్‌తో పాటు నాయకులు నామా యాదగిరి నేత, సందేశ్‌యాదవ్, ముఖేశ్‌సాగర్, జీహెచ్ఎంసీ పారిశ్యుధ్య మహిళా కార్మికులు పాల్గొన్నారు.

కనబడుట లేదు

పేరు : కె.మురళీధర్
వయస్సు : 68 సంవత్సరాలు
ఎత్తు : 5'8"
రంగు : తెలుపు
ఈ ఫొటోలోగల వ్యక్తి తేది: 21/07/2016 రోజు నుండి కనబడుట లేదు.
ఆచూకీ తెలిసినవారు ఈ క్రింది నెంబర్‌కు ఫోన్ చేయండి:
9542906906

నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం, ఆగస్టు 6 : విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మెహిదీపట్నం సీబీడీ ఏడీ ఓ ప్రకటనలో తెలిపారు.

ఉదయం 10 నుంచి 11: 30 గంటల వరకు

అహ్మద్ కాలనీ, ఎండీలైన్స్, అక్బర్‌పురా, దుర్గానగర్, శాతం చెరువు, రేతిగల్లి, గోల్కొండ ఏరియా హాస్పిటల్, బాలా హిస్సార్, బడాబజార్,మోహల్లాగంజ్, రిసాలబజార్, కటోరా హౌస్, ప్రియదర్శిని స్కూల్, గోల్కొండ పోలీస్ స్టేషన్, దేవదాస్ గుడా, దిలావర్షనగర్ ప్రాంతాలు

11: 30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు

మిలటరీ హాస్పిటల్, ఇందిరానగర్, ఫ్లోర్‌మిల్ ప్రాంతాలు

మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు

సంతోషినగర్, ఎస్‌బీఐ కాలనీ, అంబాగార్డెన్, గుడిమల్కాపూర్, క్రాంతినగర్, జీవన్ కల్యాన్ నగర్, హిల్ కాలనీ, విజయసాయి అపార్టుమెంట్, హుడాకాలనీ, సాయిగార్డెన్స్, దేవరత్న అపార్టుమెంట్, విజయసుశీల్‌అపార్టుమెంట్, గణేశ్ రెసిడెన్సి ప్రాంతాలలో విద్యుత్ నిలిపివేస్తారు.

ప్రభుత్వంలో ఆర్టీసీ విలీన ప్రక్రియ వేగవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న థామస్‌రెడ్డి

చిక్కడపల్లి,ఆగస్టు 6 : రాష్ట్ర ప్రభుత్వంలో ఆర్టీసీ సంస్థ విలీన ప్రక్రియను వేగవంతంగా చేయాలని టీఎస్ఆర్టీసీ జేఏసీ వైస్ చైర్మన్ ఎం.థామస్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టీఎస్ఆర్‌టీసీ జేఏసీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ ఎం.థామస్‌రెడ్డి, కన్వీనర్‌గా ఎండీ మౌలాన, కోకన్వీనర్‌గా సురేశ్, కత్తుల యాదయ్య, కోశాధికారిగా బి.యాదయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా థామస్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న రెండు పీఆర్‌సీలను ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో బస్సుల సంఖ్యను పెంచాలని వారు కోరారు.

ఉప ముఖ్యమంత్రిని కలిసిన నిజాం కళాశాల విద్యార్థినులు

భట్టి విక్రమార్కను కలిసి సమస్యలను విన్నవిస్తున్న నిజాం కళాశాల విద్యార్థినులు

సుల్తాన్‌బజార్, ఆగస్టు 6 : నిజాం గర్ల్స్ హాస్టల్‌లో యూజీ విద్యార్థినులకు వంద శాతం వసతి కేటాయించాలని రాష్ట్ర సచివాలయంలో ఉపముఖ్యమంత్రిని విద్యార్థులు మర్యాద పూర్వకంగా కలిసి మంగళవారం సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా నిజాం కళాశాలలో వంద శాతం యూజీ విద్యార్థినులకే హాస్టల్ కేటాయించేలా కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విద్యార్థులకు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

రెగ్యులర్ విద్యార్థినులకు మాత్రమే హాస్టల్..

నిజాంకళాశాల రెగ్యులర్ విద్యార్థినులకు మాత్రమే హాస్టల్ కేటాయిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. భీమా, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. ఉపేందర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

విద్యార్థులు క్రీడాల్లో రాణించడానికి కృషి చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న అధికారి వడ్డెన్న తదితరులు

బాద్ జిల్లా జూనియర్ కాలేజీ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్స్ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వడ్డెన్న వచ్చి మాట్లాడారు. తెలంగాణ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బి.లక్ష్మయ్య గంగపుత్ర, జిల్లా జూనియర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.జక్క య్య, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఉమారావ్, మహేందర్ పాల్గొన్నారు.

కాచిగూడ, ఆగస్టు 6: విద్యార్థులు క్రీడాలలో రాణించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని హైదరాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డి.వడ్డెన్న అన్నారు. హైదరా

ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు

చిక్కడపల్లి,ఆగస్టు 6 : గాంధీనగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో నెలకొన్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్‌కుమార్ అన్నారు. మంగళవారం ట్రాఫిక్ సమస్య, వాహన ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీస్ అధికారులతో కలిసి డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లోని పలు జంక్షన్ల వద్ద సిగ్నల్స్, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా అశోక్‌నగర్ చౌరస్తా వద్ద పోలీస్ చెక్ పోస్ట్ ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగినప్పుడే విజయం

ఈటెక్నో పాఠశాలలో క్యాబినెట్ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏజీఎం పురుశోత్తంరెడ్డి హాజరై మాట్లాడారు.

కాచిగూడ, ఆగస్టు 6 : విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగినప్పుడే విజయం సాధిస్తారని నారాయణ స్కూల్ ఏజీఎం పురుషోత్తంరెడ్డి అన్నారు. మంగళవారం

శ్రావణ మాస పూజలు

చిక్కడపల్లి వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణ మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరించారు. – చిక్కడపల్లి,ఆగస్టు 6

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కొప్పుల శ్రీకాంత్‌రెడ్డి

అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డిని అమెరికాలో స్థిరపడిన ముషీరాబాద్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొప్పుల సత్యనారాయణ తనయుడు శ్రీకాంత్‌రెడ్డి సీఎంను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సదర్భంగా సీఎంను సన్మానించారు. – చిక్కడపల్లి

రోడ్లపై జులాయిగా తిరుతున్న ఇద్దరికి జైలు శిక్ష

అబిడ్స్, ఆగస్టు 6 : అర్ధరాత్రి రోడ్లపై జులాయిగా తిరుతున్న ఇద్దరి బిహారీలకు కోర్టు 10 రోజుల జైలు శిక్షతో పాటు రూ. 200 చొప్పున జరిమానా విధించింది. మంగళహాట్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎం. మహేశ్ తెలిపిన ప్రకారం.. బిహార్‌కు చెందిన సంజిత్ కుమార్ రే(24), సునీల్ కుమార్ రాత్రి పలు ప్రాంతాల్లో రోడ్ల పై తిరుగతున్నారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులు వీరిని ప్రశ్నించగా సరైన సమాధానం చెప్పకపోవడంతో కేసు నమోదు చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. 2వ స్పెషల్ జడ్జి ఎం. స్వామి ఇరువురికీ శిక్ష విధించినట్లు ఇన్‌స్పెక్టర్ మహేశ్ తెలిపారు.

ప్రొఫెసర్ జయశంకర్‌సార్‌కు ఘన నివాళి

తెలుగు యూనివర్సిటీ ప్రాంగణంలో జయశంకర్‌సార్ చిత్రపాటానికి నివాళులర్పిస్తున్న వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేశ్, సిబ్బంది – తెలుగు యూనివర్సిటీ

సింగరేణి భవన్‌లో జయశంకసార్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, మినిమమ్ వేజెస్ అడ్వయిజర్‌బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్

గాంధీనగర్‌లో.. నివాళులర్పిస్తున్న ముఠా జయసింహ

నగర కేంద్రం గ్రంథాలయంలో జయశంకర్ సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.పద్మజ తదితరులు



తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డితో కలిసి సార్ విగ్రహానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు గున్నాల రంగారెడ్డి – మెహిదీపట్నం

జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అంబర్‌పేట విశ్వకర్మ మనుమయ సంఘం ప్రతినిధులు –కాచిగూడ

శ్రీధర్‌కు జయశంకర్ స్మారక పురస్కారం ప్రదానం

పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్

చిక్కడపల్లి,ఆగస్టు 6 : తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆచార్య జయశంకర్ స్మారక పురస్కారాన్ని ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్‌కు ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ హర్‌గోపాల్ మాడభూషి శ్రీధర్‌కు పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ పోరాటాన్ని అందిపుచ్చుకుని తెలంగాణ ఉద్యమంలో మాడభూషి శ్రీధర్ చేసిన కృషి అభినందనీయం అన్నారు. వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కొండి మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గాజోజు నాగభూషణం, దాసోజు లలిత, జూకంటి జగ్నాథం,దాసోజు లలిత తదితరులు పాల్గొన్నారు.

కేబుల్ కట్టింగ్స్ నిలిపివేయాలి

రవీంద్రభారతి, ఆగస్టు 6 : ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా విద్యుత్ శాఖ అధికారులు చేపడుతున్న ఇంటర్‌నెట్, టీవీ ఫైబర్ కేబుల్ తొలగింపులను వెంటనే ఆపివేయాలని తెలంగాణ కేబుల్ టీవీ, ఇంటర్‌నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డేగల సతీశ్ బాబు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో స్థంబాలపై ఉన్న కేబుల్ వైర్లను విద్యుత్, జీహెచ్ఎంసీ అధికారులు నిర్లక్ష్యంగా తొలగించడం అన్యాయమని అన్నారు. దీంతో జీవనోపాధి పూర్తిగా దెబ్బతింటుందన్నారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తమిళనాడు, కర్ణాటక ప్రభుత్వాలు ఏర్పాటు చేసినట్లు సింగిల్ కేబుల్ విధానాన్ని అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అరవిందకుమార్, సలాం, జైపాల్, పూర్ణ చందర్, శివాజీ, రమణ, సతీశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గాయత్రీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ

కార్వాన్, ఆగస్టు 6 : గుడిమల్కాపూర్ డివిజన్‌లోని శివ్‌బాగ్ గాయత్రీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక కోసం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వెల్ఫేర్ ప్రతినిధులు అసోసియేషన్ అధ్యక్షుడిగా ఠాకూర్ జీవన్ సింగ్, ప్రధాన కార్యదర్శిగా వేణు యాదవ్, కోశాధికారిగా రాజేందర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు నూతన కమిటీని సన్మానించారు.

'జుడుగుడు' పుస్తకావిష్కణ

తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ప్రముఖ కవి ప్రతాప్ రాజులపల్లి కవితా సంపుటి మంగళవారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌ఛాన్సలర్ తంగెడ కిషన్‌రావు విచ్చేసి 'జుడుగుడు' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని సంగీవేని రవీంద్రకు అంకితం చేశారు. – రవీంద్రభారతి, ఆగస్టు 6

గ్రూప్-1 మెయిన్స్.. పుస్తకం ఆవిష్కరణ

చిక్కడపల్లి, ఆగస్టు 6: రచయిత పురుశోత్తంరెడ్డి రచించిన గ్రూప్-1 మెయిన్స్ సోషియాలజీ పుస్తకాన్ని మంగళవారం రాష్ట్ర గ్రంథాలయం పరిషత్ చైర్మన్ డాక్ట